



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 9 సంచిక : 267 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శనివారం 6 జూన్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :267 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SAT 6 JUNE 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




# ఎండను లెక్కచేయకుండా..

## విశాఖ రోడ్లపై సీఎం చంద్రబాబు సైకిల్ సవారీ

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ తొక్కిన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సాగిన ర్యాలీ
- 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

పెన్ పవర్ డెస్క్:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సైకిల్ సవారీ చేశారు. నగరంలోని ఆంధ్ర యూనివర్సిటీ (ఏయూ) గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ హోటల్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 5.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో పూర్తి చేశారు. ఈ సైకిల్ యాత్ర ఏయూ గ్రౌండ్స్‌లో ప్రారంభమై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్ హోటల్ వద్ద ముగిసింది. ర్యాలీ సమయంలో ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ, చంద్రబాబు ఏమాత్రం అలసట లేకుండా సైకిల్ తొక్కుతూ ముందుకు సాగారు. దారిపొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ తొక్కారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించారు.

## ఏపీలో చిన్న న్యూక్లియర్ రియాక్టర్లు...

### రష్యా దిగ్గజం రోసాటమ్‌కు లోకేష్ ప్రతిపాదన


- రష్యా పర్యటనలో ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ చర్చలు
- అణు విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు రోసాటమ్‌కు ప్రతిపాదనలు
- అల్యూమినియం ప్లాంట్లు, రిఫైనరీల ఏర్పాటుకు రుసాల్ సంస్థకు ఆహ్వానం
- ఆర్కిటిక్ సముద్ర మార్గం ద్వారా ఏపీకి వాణిజ్య అవకాశాలపై సదస్సులో ప్రసంగం
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రష్యా కంపెనీలు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో కీలక అడుగులు వేస్తున్నారు. తన పర్యటనలో నాలుగో రోజు, ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రపంచ ప్రఖ్యాత అణుశక్తి దిగ్గజం రోసాటమ్ , అల్యూమినియం

- మిగతా 2లో

## ఆంధ్రా రొయ్య.. ప్రపంచస్థాయికి వెళ్లాలి: విశాఖ ఆక్వా సదస్సులో చంద్రబాబు



- బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు వెల్లడి
- అమరావతి నుంచి నెల్లూరు వరకు ఆక్వా కారిడార్ అభివృద్ధికి ప్రణాళిక
- భారత సముద్ర ఆహార ఎగుమతుల్లో ఏపీ వాటా 38 శాతం అని వెల్లడి
- ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ
- 'ఆంధ్రా ష్రింప్.. ఇండియా సీ-ఫుడ్' అనే బ్రాండ్ స్థాపించాలని పిలుపు

- మిగతా 2లో

పెన్ పవర్ డెస్క్:భవిష్యత్ అంతా బ్లూ ఎకానమీదేనని, భారతదేశ బ్లూ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్ర బిందువుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో ఆక్వా రంగం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగ అభివృద్ధికి తన



## డీఎస్సీపై ప్రభుత్వం ఫుల్ క్లారిటీ..

## హారిజాంటల్ రిజర్వేషన్‌పై సుదీర్ఘ వివరణ

- డీఎస్సీ నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్ పై ప్రభుత్వ సమగ్ర వివరణ
- జీవో 77 ప్రకారమే పోస్టుల భర్తీ, సుప్రీంకోర్టు ఆదేశాల అమలు అని వెల్లడి
- వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ల మధ్య తేడాను ఉదాహరణలతో స్పష్టం చేసిన అధికారులు
- స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా ఎంపికలు నిబంధనల ప్రకారమే జరిగాయని వెల్లడి
- కాల్ లెటర్ వస్తే ఉద్యోగం వచ్చినట్లు కాదు, అది కేవలం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసమేనని స్పష్టీకరణ

2లో



## జనసేన పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్...

- జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్
- అధికారికంగా ఖరారు చేసిన పవన్ కల్యాణ్
- శనివారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయనున్న రమేష్
- కష్టకాలంలో నిలిచినందుకే పదవి అన్న జనసేన
- 2015 నుంచి పవన్ వెన్నంటి ఉన్న లింగమనేని రమేష్

- మిగతా 2లో



## కేరళను ముంచెత్తుతున్న భారీ వర్షాలు.. ఐఎండీ హెచ్చరిక

- కేరళలో తీవ్రరూపం దాల్చిన నైరుతి రుతుపవనాలు
- ఐదు ఉత్తర జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ
- శనివారం అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక
- పలుచోట్ల ఈదురు గాలులకు నేలకూలిన చెట్లు
- కొండ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

- మిగతా 2లో

## భారత్‌తో కలిసి ఎస్‌యూ-57 ఫైటర్ జెట్ రూపొందించడానికి సిద్ధం



- ఎస్‌యూ-57 యుద్ధ విమానాలను సంయుక్తంగా అభివృద్ధి చేద్దామన్న పుతిన్
- టెక్నాలజీ బదిలీపై ఎలాంటి ఆంక్షలు ఉండవని స్పష్టం
- స్వదేశీ AMCA ప్రాజెక్టు ఆలస్యం నేపథ్యంలో రష్యా ప్రతిపాదన
- గతంలో అధిక వ్యయంతో నిలిచిపోయిన ఫైటర్ జెట్ ఒప్పందానికి మళ్లీ తెర
- ప్రస్తుతానికి ఇదే అత్యుత్తమ యుద్ధ విమానమని పుతిన్ వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:భారత్‌తో రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రతిపాదన చేశారు. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన 'సుఖోయ్-57'ను భారత్‌తో కలిసి ఉమ్మడిగా అభివృద్ధి చేసేందుకు, ఉత్పత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ యుద్ధ విమానానికి

- మిగతా 2లో

## మంత్రులకు శాఖల కేటాయింపు నా చేతుల్లో లేదు



- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

- మిగతా 2లో



## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. పుతిన్‌కు జెలెన్‌స్కీ బహిరంగ లేఖ

- యుద్ధాన్ని ముగించేందుకు నేరుగా చర్చలు జరపాలని ప్రతిపాదన
- లేఖను పుతిన్ చదివారని వెల్లడించిన క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్
- చర్చలకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా ప్రకటన
- స్విట్జర్లాండ్, టర్కీ వంటి దేశాల్లో భేటీకి జెలెన్‌స్కీ సూచన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలికే దిశగా అనూహ్య పరి ణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో నేరుగా చర్చలు జరిపేందుకు సిద్ధమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ

- మిగతా 2లో

## కామారెడ్డి జిల్లాలో విషాదం.. నదిలో దిగి ముగ్గురి మృతి

- కామారెడ్డి జిల్లా మంజీరా నదిలో ఘోర ప్రమాదం
- స్నానానికి దిగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి
- మృతులు అనిత (40), పావని (14), శివాని (13)గా గుర్తింపు
- ప్రమాదం నుంచి ఒకరిని సురక్షితంగా కాపాడిన స్థానికులు
- ఎల్లమ్మ గుడికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్లగా ఘటన

పెన్ పవర్ డెస్క్:కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచే సుకుంది. మంజీరా నదిలో స్నానానికి దిగి ఒకే కుటుంబానికి

- మిగతా 2లో





## తమిళనాడులో బీజేపీకి దెబ్బ మీద దెబ్బ..

### అన్నామలై కోసం వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ రాజీనామా

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో భారతీయ జనతా పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై రాజీనామా త ర్వాత.. అదే బాటలో సీనియర్ లీడర్లు పార్టీని వీడుతున్నారు.

- మిగతా 2లో

# వైసీపీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 5:** జగ్గంపేట గ్రామంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో శుక్రవారం బాటసారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ తోట నరసింహం హాజరై బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ రాజా మాట్లాడుతూ తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, తమ ప్రియతమ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం ఆశీస్సులతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 47 డిగ్రీల వేడిలో ఉపాధి కూలీలు, బాటసారులు ఎండకు కుప్పకూలిపోతున్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుపుల సూరిబాబు, కాపవరపు ప్రసాద్, కరుటూరి వీర్రాజు, గుర్రం మహాలక్ష్మి అబ్బు, పెద్దాడ రాజబాబు, సప్పా రఘునాథ్, భూమడ గణపతి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కాకినాడ రెవెన్యూ ఉద్యోగిపై ఏసీబీ దాడులు

**సుమారు రూ.20 కోట్లకు పైగా ఆస్తులు గుర్తింపు.. నాలుగు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు**





**కాకినాడ, పెన్ పవర్,జూన్ 5 :** కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చోడవరపు శివరామ్ కుమార్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించారు.రాజమహేంద్రవరం రేంజ్ ఏసీబీ అధికారులు క్రైమ్ నెం. 06/ఆర్ సి ఏ ఆర్ జె వై/2026గా కేసు నమోదు చేసి, అవినీతి నిరోధక (సవరణ) చట్టం--2018లోని సెక్షన్ 13(1)(బి), 13(2) కింద విచారణ చేపట్టారు. ఈ మేరకు రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం నుంచి సెర్చ్ వారెంట్లు పొందిన అధికారులు జూన్ 5న నాలుగు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలోని వెర్డెంట్ ఎస్ఆర్ఎమ్‌టీ అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న నివాసం,జిల్లా కలెక్టరేట్‌లోని రికార్డు రూమ్ కార్యాలయం, కుటుంబ సభ్యుల నివాసాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా సోదాలు నిర్వహించారు.

సోదాల్లో భారీ స్థాయిలో స్థిరాస్తులు, విలువైన వాహనాలు, బంగారు ఆభరణాలు,నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలు వెలుగులోకి వచ్చినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. శివరామ్ కుమార్ పేరిట కాకినాడలో రూ.1.24 కోట్ల విలువైన మూడు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్, రామారావుపేటలో రూ.1.20 కోట్ల విలువైన 375 గజాల ఖాళీ స్థలం ఉన్నట్లు గుర్తించారు.

అలాగే ఆయన భార్య పేరిట కాకినాడలో రూ.1.77 కోట్ల విలువైన నాలుగు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్,రంగంపేట మండలం కోటపాడులో వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో రూ.3.40 కోట్ల విలువైన ఫ్లాట్ కూడా ఉన్నట్లు వెల్లడించారు.

వాహనాల పరంగా టయోటా ఫార్చ్యూనర్, మహీంద్రా ఎలక్ట్రిక్ బీఈ6, మహీంద్రా థార్ రాక్స్ కార్లు ఉన్నట్లు గుర్తించగా,వాటి మొత్తం విలువ సుమారు రూ.98 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు తెలిపారు.ఇక సోదాల్లో సుమారు 700 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.20 వేల నగదు,రూ.27 లక్షలకు పైగా విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీటిలో ఖరీదైన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ కూడా ఉన్నాయి. ప్రాథమికంగా సుమారు రూ.20 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు గుర్తించిన అధికారులు,ఇంకా సోదాలు కొనసాగుతున్నందున పూర్తి స్థాయి లెక్కల అనంతరం అధికారిక వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది.



# రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 5 :** రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), గ్రామీణ పేదరిక నిర్మూలన మరియు ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం సాయంత్రం స్థానిక జీఆర్టీ హోటల్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, పరిశ్రమల అభివృద్ధి,గ్రామీణాభివృద్ధి అంశాలపై పరస్పరం చర్చించినట్లు తెలిసింది. జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అవసరమైన చర్యలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు.జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలిసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోండి





**సిడిపిఓ పూర్ణిమ**

**జెడ్, రాగంపేట లో అంగన్వాడీ పిలుస్తోంది**

**గండేపల్లి, పెన్ పవర్ జూన్, 5**

గండేపల్లి మండలం జడ్ రాగంపేట ఎస్సీ పేటలోని రామాలయం వద్ద 'అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. సిడిపిఓ పూర్ణిమ నేతృత్వంలో ఇంటింటికీ వెళ్లి మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించేందుకు విస్తృత అవగాహన కల్పించారు.

కిశోరి వికాసం – బాలికల భవితకు బాట

ఈ సందర్భంగా కిశోరి వికాసం కార్యక్రమంపై తల్లులకు, కిశోర బాలికలకు లోతైన అవగాహన కల్పించారు. 11 నుంచి 18 సంవత్సరాల వయసు గల బాలికల్లో పౌష్టికాహార లోపం నివారణ, రక్తహీనత నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతుస్రావ ఆరోగ్యం, జీవన నైపుణ్యాల పెంపు, కెరీర్ మార్గదర్శకత్వం, సామాజిక అవగాహన వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం ముఖ్యాంశాలు వివరించి బాలికల రక్షణ, హక్కులపై చైతన్యపరిచారు. ప్రతి గురువారం అంగన్వాడీ కేంద్రాల్లో కిశోర బాలికలకు ఆరోగ్య విద్య, పోషకాహారం, ఐరన్ మాత్రల పంపిణీ జరుగుతున్న తీరును తెలియజేశారు.

అంగన్వాడీ సేవలు – బాలల సర్వతోముఖ వికాసానికి పునాది

మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ విద్య ఆటలు, పాటలు, కథల ద్వారా అందిస్తున్నారు. దీనివల్ల పిల్లల్లో మానసిక వికాసం, శారీరక దృఢత్వం, సామాజిక నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం, సృజనాత్మకత పెరుగుతాయి. అంతేకాకుండా ప్రతి నెలా ఎదుగుదల పర్యవేక్షణ, బరువు తనిఖీ, టీకాలు, వేడి వేడి పౌష్టికాహారం, కోడిగుడ్లు, పాలు, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు అదనపు పోషకాహారం, ఆరోగ్య సలహాలు, ప్రసవ పూర్వ తనిఖీలు కూడా అంగన్వాడీ ద్వారా అందుతున్నాయి. ప్రైవేట్ స్కూల్స్ కి బదులు అంగన్వాడిలో చేర్పించాలని పిలుపునిచ్చిన ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ

ముగింపు సందేశం

'బాలలను అంగన్వాడీకి పంపండి – బంగారు భవితకు బాట వేయండి' అనే నినాదంతో ప్రతి ఇంటికీ వెళ్లి పిలుపునిచ్చారు. సమాజ భాగస్వామ్యంతోనే బాలల సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని, అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమష్టి కృషితో ముందడుగు

ఈ కార్యక్రమంలో సూపరవైజర్లు కరీమున్నిసా, అమ్మాజీ, ఎమ్ఎల్హెచ్పి, విఒఎ, మహిళా పోలీస్, ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరచడం ద్వారా అంగన్వాడీ నమోదు శాతం గణనీయంగా పెరిగింది. ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అంగన్వాడీ తొలి మెట్టు అని సిడిపిఓ పూర్ణిమ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి.



**-ప్రత్తిపాడు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శారదామని.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,జూన్ 5:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని ప్రత్తిపాడు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శారదామని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిపాడు కోర్టు ప్రాంగాణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శారదామని తోపాటు ప్రతిపాడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజాల చిట్టిబాబు, సెక్రెటరీ మధు బాబు, ప్యానల్ అడ్వకేట్స్ బుగత వెంకట్ శివన్నారాయణ,పిల్లి బలరాముడు కొప్పిశెట్టి శ్రీనివాస్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ప్రత్తిపాడు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నెట్ జీరో -- హెల్దీ కాంపస్ కార్యక్రమంతో పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులకు ఆరోగ్యవంతమైన వాతావరణం



**తుని గురుకులంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**కాకినాడ, పెన్ పవర్,జూన్ 5 :** నెట్ జీరో -- హెల్దీ కాంపస్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తునిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన "నెట్ జీరో అండ్ హెల్దీ కాంపస్" కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నెట్ జీరో మరియు హెల్దీ కాంపస్" పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా తొలి దశలో కాకినాడ జిల్లాలోని 20 గురుకులాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, కార్బన్ ఉద్గారాల నియంత్రణ, పరిశుభ్రమైన క్యాంపస్‌ల నిర్మాణం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురుకులం ఆవరణలో మొక్కలు నాటి, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అలాగే రామచంద్ర మిషన్‌కు చెందిన "హార్ట్ ఫుల్‌నెస్ టీం" సభ్యులు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అదే విధంగా పి. వెంకటాపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులంలో జాయింట్ కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో "నెట్ జీరో మరియు హెల్దీ కాంపస్" కన్వీనర్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఎస్. శోభారాణి, నెట్ జీరో కమిటీ సభ్యులైన వివిధ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రామచంద్ర మిషన్‌కు చెందిన హార్ట్ ఫుల్‌నెస్ టీం సభ్యులు డాక్టర్ వసంత్, నాగేశ్వరరావు, రామరాజు తదితరులు హాజరయ్యారు.విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు పచ్చదనాన్ని ప్రోత్సహించే ఈ కార్యక్రమం జిల్లాలోని విద్యాసంస్థల్లో సానుకూల మార్పులకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతి మనిషి ఒక మొక్కనైనా నాటాలి: శ్యామ్ జాదూగర్



**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5:**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి మనిషి కనీసం ఒక మొక్కనైనా నాటాలని శ్యామ్ జాదూగర్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలిలోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు.ర్యాలి--పాటిచెరువు, ర్యాలి--ఊబలంక రహదారుల వెంట శ్యామ్ జాదూగర్ మెగా ఫ్యామిలీ సభ్యులు మొక్కలు నాటారు. అనంతరం పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ ప్రాంతాల్లో సీడ్ బాల్ క్యాంపెయిన్ చేపట్టారు.

ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముందుండాలని సూచించారు.కార్యక్రమంలో అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, సీత, తేజశ్రీ, రుషిత్, జాన్విక తదితరులు పాల్గొన్నారు.

## దోమ పుట్టరాదు.. దోమ కుట్టరాదు
## ఆత్రేయపురంలో అవగాహన కార్యక్రమం



**పెన్ పవర్ ఆత్రేయపురం, జూన్ 5 :**దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు సూచించారు. ఆత్రేయపురం పీహెచ్‌సీ పరిధిలోని ఆత్రేయపురం-1 గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా "దోమ పుట్టరాదు.. దోమ కుట్టరాదు" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు దోమల నివారణ చర్యలపై వివరించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, నీటి నిల్వ పాత్రలను శుభ్రంగా ఉంచడం, దోమతెరలు వినియోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పచ్చదనమే జాతి ప్రగతికి జీవనాధారం : డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు**







**కాకినాడ, జూన్ 5 ,పెన్ పవర్:** కాకినాడ లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.డాక్టర్ నాయుడు మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన వైఖరిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణంపై మనం చూపుతున్న నిర్లక్ష్యం గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తోందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే కాలుష్య నియంత్రణ అత్యవసరమని పేర్కొన్నారు.ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. "మొక్కలు నాటండి.. మరొకరితో కూడా నాటించి వాటిని కాపాడండి" అని విద్యార్థులకు సందేశమిచ్చారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని పెంచాలని, శుభకార్యాలలో మొక్కలను బహుమతిగా అందించే సంప్రదాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

"పచ్చదనమే జాతి ప్రగతికి జీవనాధారం" అనే నినాదంతో ఈ ఏడాది కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే కాకినాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో కోరింగా అభయారణ్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల కార్యదర్శి డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.ఎస్.ఎన్.కుమార్,ఇ. సుబ్రహ్మణ్యం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు,డి.అశ్విని,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ర్యాలి దేవస్థానంలో మాస కళ్యాణ మహోత్సవం






### భక్తుల కోరికలు నెరవేరే దివ్య సేవలో పాల్గొనాలని ఈవో సురేష్‌బాబు పిలుపు

**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5 :** ఆధ్యాత్మిక వైభవానికి నిలయమైన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శ్రవణ నక్షత్ర మాస కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్చారణలతో మారుమోగగా, స్వామివారి కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామాచార్యులు, వేద పండితుడు వెంకట అవధాని ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, ప్రత్యేక అర్చనలు, కళ్యాణోత్సవం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.దేవస్థానం ఇన్‌చార్జ్ ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా నిర్వహించే మాస కళ్యాణం భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. వివాహం ఆలస్యమవుతున్న వారు, సంతానాభిలాషులు, విద్యార్థులు, ఉద్యోగార్థులు, పదోన్నతి, బదిలీలు, విదేశీ అవకాశాలు, ఆరోగ్యం, వ్యాపారాభివృద్ధి వంటి కోరికలు కలిగిన భక్తులు ఈ దివ్య సేవలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందవచ్చని పేర్కొన్నారు.

తదుపరి మాస కళ్యాణం జులై 3, 2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు రూ.750 రుసుము చెల్లించి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, సేవలో పాల్గొన్న వారికి స్వామివారి ప్రసాదాన్ని పోస్టు ద్వారా పంపించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న భక్తులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేద పండితులు, సేవా కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామానికి అదనపు లైన్మెన్‌ను నియమించాలి

**ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు వినతి పత్రం**



**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5:** ఆత్రేయపురం మండలంలోని అత్యధిక జనాభా కలిగిన ర్యాలి గ్రామానికి విద్యుత్ శాఖలో అదనపు సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు గార్లపాటి గోపి కోరారు. ఈ మేరకు పేరవరం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.

వినతిపత్రంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, ర్యాలి గ్రామం మండలంలోనే అత్యధిక జనాభా కలిగిన గ్రామంగా ఉండటంతో పాటు విద్యుత్ వినియోగదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అయితే గ్రామంలో విద్యుత్ శాఖకు సంబంధించి కేవలం ఒకే ఒక్క లైన్మెన్ మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా వర్షాకాలం, తుఫాన్లు, అత్యవసర పరిస్థితుల సమయంలో విద్యుత్ లోపాలను సకాలంలో సరిచేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపార వర్గాలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. గ్రామ విస్తీర్ణం, వినియోగదారుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఒక అసిస్టెంట్ లైన్మెన్‌ను తక్షణమే నియమించడం అత్యవసరమని పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన గార్లపాటి గోపి, గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలంటే సిబ్బంది కొరతను వెంటనే తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సమాచారం.

## మానవ మనుగడకు చెట్లే ఆధారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**రామచంద్రపురం, జూన్ 5 పెన్ పవర్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రామచంద్రపురంలో శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు.కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మానవ మనుగడకు చెట్లు ప్రధాన ఆధారమని, స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు,పర్యావరణ సమతుల్యత చెట్ల ద్వారానే సాధ్యమవుతాయని అన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.


పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు ప్రపంచానికి సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. సాధ్యమైనంత వరకు రోజువారీ జీవితంలో సైకిళ్ల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.

ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి వనరులను కాపాడాలని,పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఒక రోజు కార్యక్రమం కాదని,దానిని నిరంతర బాధ్యతగా భావించి భవిష్యత్ తరాలకు హరితమైన భూమిని అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సైకిల్ ర్యాలీలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వజ్రపు రాజేశ్వరి, కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ర్యాలి ప్రీమియర్ లీగ్-2 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఘన ముగింపు

**విజేతగా తణుకు జట్టు -- రూ.70 వేల నగదు బహుమతి, ట్రోఫీ ప్రదానం**




**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5:**ఆత్రేయపురం మండలంలోని ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ర్యాలి ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్)-2 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి.

ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ర్యాలి జట్టుతో తణుకు జట్టు తలపడగా, అద్భుత ప్రతిభ కనబరిచిన తణుకు జట్టు విజేతగా నిలిచి టైటిల్‌ను కైవసం చేసుకుంది.

విజేత జట్టుకు యువ నాయకుడు బండారు సంజీవ్ రూ.70,000 నగదు బహుమతితో పాటు విజేత ట్రోఫీని అందజేశారు. ఫైనల్ వరకు అద్భుత ప్రదర్శన కనబరిచిన ర్యాలి జట్టు రన్నరప్‌గా నిలవగా, ఆ జట్టుకు రూ.30,000 నగదు బహుమతిని ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో బండారు సంజీవ్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముఖ్యంగా క్రికెట్ వంటి క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు పరిమితం కాకుండా క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసే లక్ష్యంతో ఇటువంటి రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా యువతను ప్రోత్సహించే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

పోటీల ముగింపు సందర్భంగా విజేతలు, రన్నరప్ జట్ల ఆటగాళ్లను అభినందించిన అతిథులు, నిర్వాహకులు క్రీడా స్ఫూర్తితో పోటీలను విజయవంతం చేసిన అన్ని జట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుడేళ్ల. నాగేంద్ర , గౌడ నామాల ఏసు స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ అభిషేక్ రెడ్డి




**అన్నవరం పెన్ పవర్ 5 జూన్ :**కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అభిషేక్ రెడ్డి శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఏఈఓ శ్రీనివాసరావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

# “కిషోరి వికాసం” సమ్మర్ క్యాంపెయిన్‌లో భాగంగా కౌమార బాలికలకు అవగాహన సదస్సు....




**శంఖవరం పెన్ పవర్ జూన్ 05 :-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో మండల కేంద్రమైన శంఖవరం గ్రామంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్.లక్ష్మి ఆదేశాల మేరకు, శంఖవరం ప్రాజెక్ట్ సీడీపీఓ పర్వత వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో “కిషోరి వికాసం” సమ్మర్ క్యాంపెయిన్‌లో భాగంగా కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జాగరపు విజయ మాట్లాడుతూ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో “కిషోరి వికాసం” వేసవి సమావేశాలు మే 1వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించ బడుతున్నట్లు తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.
కిషోరి వికాసం కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసం, విద్య యొక్క ప్రాముఖ్యత, లైంగిక మరియు ప్రజనన ఆరోగ్యం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ తదితర అంశాలపై గ్రామ మరియు వార్డు స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు.
ఈ సందర్భంగా సెక్టర్ సూపర్వైజర్ బి. వెంకట రజిని మాట్లాడుతూ, కౌమార దశలో ఉన్న బాలికలకు సరైన మార్గదర్శకత్వం అందించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని వివరించారు. సెషన్--11లో భాగంగా డ్రగ్స్, పొగాకు, ధూమపానం మరియు ఇతర మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక అనర్థాల గురించి వివరించడం జరిగింది. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం, చెడు అలవాట్లకు దూరంగా ఉండడం, స్వీయ రక్షణ చర్యలను పాటించడం గురించి అవగాహన కల్పించబడింది. అదే విధంగా ఇంట్లో, కుటుంబంలో గ్రామంలో డ్రగ్స్, పొగాకు, ధూమపానం, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలను గమనించినట్లయితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, కౌమార బాలికలు పాల్గొన్నారు.




## ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్




**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 5:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో “కంప్యూటర్ విజన్ కోసం జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్” అనే అంశంపై రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభమైంది. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు కంప్యూటర్ విజన్ సాంకేతికతలు విద్యా, పరిశోధన మరియు పారిశ్రామిక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో అధ్యాపకులకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ లెర్నింగ్, చిత్రాలు మరియు వీడియోల విశ్లేషణ, ఎన్విడియా (ఎన్విడియా) జీపీయూ ఆధారిత సాంకేతికతలు మరియు ఆధునిక కంప్యూటర్ విజన్ అనువర్తనాల పై అధ్యాపకులకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య వనరుల వ్యక్తి గా భారతీయ సమాచార సాంకేతిక సంస్థ (×××), నాగపూర్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డీఎల్ఐ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ డా. నిలేష్ చంద్ర కె. పిక్లే హాజరై అధ్యాపకులకు ప్రయోగాత్మక శిక్షణ అందిస్తున్నారు. ఆయన జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క మౌలిక సూత్రాలు, వివక్షాత్మక మరియు ఉత్పాదక నమూనాల మధ్య తేడాలు, ఆటోఎన్‌కోడర్లు, వేరియేషనల్ ఆటోఎన్‌కోడర్లు , జనరేటివ్ అడ్వర్సేరియల్ నెట్‌వర్క్లు, యూ-నెట్ ఆర్కిటెక్చర్ మరియు డిఫ్యూజన్ మోడల్స్ వంటి ఆధునిక అంశాలపై విపులంగా వివరిస్తున్నారు. అదేవిధంగా ఎన్విడియా జీపీయూ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం, కృత్రిమ మేధస్సు నమూనాల రూపకల్పన, డేటా ప్రీ-ప్రాసెసింగ్, మోడల్ అమలు ప్రక్రియలు మరియు పరిశోధన రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అనువర్తనాల పై అధ్యాపకులకు ప్రాక్టికల్ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా అధ్యాపకులు బోధన, పరిశోధన మరియు విద్యార్థుల ప్రాజెక్టుల లో కృత్రిమ మేధస్సు మరియు జీపీయూ ఆధారిత సాంకేతికతలను సమర్థవంతంగా వినియోగించే నైపుణ్యాలను పొందనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం అధ్యాపకులలో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడం తో పాటు, ఆధునిక కంప్యూటర్ విజన్ మరియు జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ మరియు సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి డా. మాకినీడి రాజాబాబు, కార్యక్రమ కోఆర్డినేటర్ డా. పి. శివ సత్య ప్రసాద్, కో-కోఆర్డినేటర్ డా. కర్ణం శ్రీను మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## యమునా పుష్కరాలకు కాకినాడ నుంచి ప్రత్యేక బస్సులు -- ఏపీఎస్ఆర్టీసీ

**కాకినాడ, జూన్ 5 ,పెన్ పవర్:** యమునా పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కాకినాడ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఎం.యు.వి. మనోహర్ తెలిపారు. ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు కాకినాడ డిపో నుంచి స్టార్ లైనర్, సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయని ఆయన పేర్కొన్నారు. 11 రోజుల పాటు కొనసాగే ఈ ఆధ్యాత్మిక యాత్రలో సింహాచలం, భువనేశ్వర్, కోణార్క్, పూరి, అయోధ్య, కాశీ, ప్రయాగ్‌రాజ్, గయ, బుద్ధగయ, జాజ్‌పూర్, ఆగ్రా, బృందావనం, మధుర తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మధురలో యమునా పుష్కర స్నానానికి ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని వెల్లడించారు. ప్రయాణికుల కోసం రెండు రకాల బస్సులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్టార్ లైనర్ (నాన్-ఏసీ బెర్త్) బస్సు టికెట్ ధర రూ.17,000 కాగా, సూపర్ లగ్జరీ (2o2 సీటింగ్, పుష్‌బ్యాక్ సీట్లు, టీవీ సౌకర్యం) బస్సు టికెట్ ధర రూ.13,300గా నిర్ణయించినట్లు తెలిపారు. యాత్ర సందర్భంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయితే దేవాలయాలలో ప్రత్యేక దర్శనాలు, పూజలు, ప్రవేశ టికెట్లు మరియు ఇతర వ్యక్తిగత ఖర్చులను ప్రయాణికులే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. యాత్రకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 7382910869, 9912421137, 7382910769 నంబర్లను లేదా అసిస్టెంట్ మేనేజర్ 9492833885ను సంప్రదించాలని డిపో మేనేజర్ మనోహర్ సూచించారు. యమునా పుష్కరాల సందర్భంగా ఉత్తర భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఒకే యాత్రలో సందర్శించే అవకాశం కల్పిస్తున్న ఈ ప్రత్యేక పర్యటనకు భక్తులు పెద్ద ఎత్తున స్పందించాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

# రెండేళ్ల పాలనలో ప్రజలను అన్ని విధాలా మోసం చేసిన కూటమి ప్రభుత్వం.

-చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో తోట రాంజీ.







**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 5:** రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల మోసం చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ అన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కిర్లంపూడిలో భారీ ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనగంటి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తోట రాంజీతో పాటు అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. దాడి రాజగోపాల్ కార్యాలయం నుండి ఏనుగు వీధి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా ఎన్నికల హామీల మేనిఫెస్టో, హామీల పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తోట రాంజీ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికి రెండేళ్లు గడుస్తున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల ముందు ఉంచి అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచారన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను గాలికొదిలి మట్టి,ఇసుక మాఫియాతో రెచ్చిపోవడమే కాకుండా, ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోట బాబ్జి, తోట అయ్యన్న, దాడి రాజగోపాల్,ఓలేటి రాజు, పెద్దిరెడ్డి లక్ష్మణ్, నీలగిరి చిట్టిబాబు,శెట్టి సోమరాజు, అడబాల సుబ్బారాయుడు, ఆడారి రాజబాబు, పాఠంశెట్టి కృష్ణమూర్తి, మేడిపోయిన నాగార్జున, ఆరుబోలు వాసు, బేరి బాబ్జి, కాలపురెడ్డి కాపు, నంది వెంకన్న, పాముల చంటి, కర్రి వెంకటరమణమూర్తి,అర్ని సత్యన్నారాయణ కాలపురెడ్డి కాపు, దోమాల కృష్ణజడ్జి, మండలంలోని అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలమూరు తాహసిల్దార్ గా కుశరాజు బాధ్యతలు స్వీకరణ




**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 05;**ఆలమూరు తహసిల్దార్ గా కందుల కుశరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేసిన కుశరాజును పదోన్నతి పై కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలానికి తాహసిల్దార్ గా నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కేజే ప్రకాష్ బాబు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి లభించడం జరిగింది. శుక్రవారం ఆలమూరు తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కుశరాజును రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు అభినందించి స్వాగతం పలికారు.

## పర్యావరణ హితం మనందరి అభిమతం కావాలి. - డా. ఎం.ఎస్.రెడ్డి







**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 5:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రాంగణంలో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్. డా. ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్.ఎం.బి.శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్. డా.ఎస్.రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్ లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూపర్యావరణ హితం మనందరి అభిమతం కావాలి అని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చని ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరిది అని మనం పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు అనునిత్యం మనం ప్రకృతితో మమేకం అయి ఉంటాం అని మనకు తిండికి,బట్టకు,నివాసానికి, ఎన్నో అవసరాలకు ప్రకృతి నుండి తీసుకుంటున్నాము అని అటువంటి పర్యావరణాన్ని మన స్వార్థంతో నాశనం చేయడం తగదు అని హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచే విధంగా కృషి చేసి ప్రకృతి పరిరక్షణ కొరకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్.డా. డి. కిషోర్, డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసి డా.డి. సతీష్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్. డా. బి.రాంబాబు,డా. రఘునందన్,విద్యాసాగర్,డా. పవన్, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి ఇమ్మానియేల్ ప్రార్ధన మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం.



కిర్లంపూడి,పెన్ పవర్,జూన్ 5 : కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి ఎస్సీ పేటలో ఉన్న ఇమ్మానియేల్ ప్రార్థన మందిరంలో సంఘ కాపరి మురా పీటర్, ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బీపీ,షుగర్ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. జగ్గంపేట గౌతమి నేత్రాలయ, హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలువురు ఉచిత కంటి పరీక్షలతో పాటు బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మురా పీటర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సంఘస్తులతో పాటు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు సంగస్తులు మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహించడం పట్ల సంఘ కాపరి మురా పీటర్ ను పలువురు అభినందించారు. సంఘ పెద్ద,మాజీ ఎంపీపీ మురా సహదేవుడు,సంఘ పెద్దలు మురా చంటిబాబు, బర్రే వీరానాగు, నందికళ్ళ ఆనంద్ మురా శ్రీను, సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియా, డీఏపీ ఆన్‌లైన్ పంపిణీపై అవగాహన



**మండపేట. పెన్ పవర్. జూన్ 5 :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యూరియా, డీఏపీ ఎరువుల ఆన్‌లైన్ పంపిణీ విధానంపై మండపేట నియోజకవర్గ పరిధిలోని ఎరువుల వ్యాపారులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కార్యదర్శులకు అవగాహన కల్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా పంట నమోదు వివరాలు, సాగు విస్తీర్ణం ఆధారంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు యూరియా, డీఏపీ ఎరువులను దశల వారీగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు పంట నమోదు చేయించుకున్న ఆధార్ కార్డుతో ఎరువుల దుకాణానికి వెళితే, యాప్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం మొదటి విడత ఎరువులను పొందవచ్చని వివరించారు. ఆన్‌లైన్ విధానం ద్వారా నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందే అవకాశం ఉంటుందని, వ్యవసాయేతర అవసరాలకు ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా రైతులు తమకు అవసరమైన ఎరువులను పొందే సౌలభ్యం ఈ విధానం ద్వారా కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే రైతులందరూ తమ మొబైల్ ఫోన్లలో ఏపీ ఏఐఎంఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా ఎరువుల లభ్యతతో పాటు వాతావరణ సూచనలు, పంటల ధరలు, ప్రభుత్వ పథకాల వివరాలు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా చీడపీడల సమాచారం కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల ఆధార్ నంబర్లతో యాప్ నమోదు ప్రక్రియ చేపడుతున్నారని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు బి. రవి, కేవీఎన్. రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, శివశంకర్, మూడు మండలాల వ్యాపారులు పాల్గొన్నారు.

## 'సర్' ను సీరియస్ గా తీసుకోండి.




**మండపేట.పెన్ పవర్.జూన్ 5 :** టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే వేగుళ్ళ దిశానిర్దేశం

మండపేట: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ను పార్టీ శ్రేణులు సీరియస్ గా తీసుకోవాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సర్ పై టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మండపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ కమిటీల అధ్యక్షులు, గ్రామ, వార్డు ఇన్ ఛార్జ్ లు, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, బి.ఎల్.ఎ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ సర్ సమయంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జులై 14వ తేదీ లోపు ఓట్లు ఉండేలా చూసుకోపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. సర్ పై బీజేపీ, జనసేన పార్టీలతో సమన్వయం చేసుకుని జూన్ 15 నుంచి జులై 14 వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. సర్ లోనూ కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. సర్ ను అందరూ సీరియస్‌గా తీసుకోవాలని ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దని ఆదేశించారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని ప్రస్తావించారు. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేపడుతున్నారని అన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని వివరించారు. ఈ రెండుసార్లు మ్యాపింగ్ జరిగేలోగా ఓట్ల చేరికలు ఖచ్చితంగా పూర్తి కావాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఓటర్‌గా నమోదు చేసుకోవడం ప్రజల బాధ్యత అని సూచించారు. ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించడం రాజకీయ పార్టీగా మన ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. మన ఓట్లు ఉన్నాయా..? లేవా..? అనేది నిరంతరం చూసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా నుంచి మన ఓట్లు తీసేసి వాళ్ల ఓట్లు చేర్చేలా కుట్రలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీ వెనకాడదని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రెండేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అన్నారు. ఇంటింటి ప్రచారం చేపట్టాలని పెద్దఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంటింటి ప్రచారంలో తాను కూడా పాల్గొంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల బీమా చెక్కు పంపిణీ

**తిప్పారాజుపాలెం గ్రామంలో లబ్ధిదారురాలికి యూనియన్ బ్యాంక్ ద్వారా అందజేత**




**కాజులూరు, జూన్ 5 పెన్ పవర్:** కాజులూరు మండలంలోని తిప్పారాజుపాలెం గ్రామంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద రూ.2 లక్షల బీమా క్లెయిమ్ చెక్కును శుక్రవారం లబ్ధిదారురాలికి అందజేశారు.

అంద్రంగి గ్రామానికి చెందిన బిజినెస్ కరస్పాండెంట్ (బీసీ) శేషరావు ఆధ్వర్యంలో గతంలో ఈ బీమా పథకంలో సభ్యత్వం కల్పించగా, ఇటీవల తిప్పారాజుపాలెం గ్రామానికి చెందిన దంగేటి దుర్గమ్మ మరణించారు. దీంతో ఆమె నామినీ అయిన దంగేటి వీరలక్ష్మికి యూనియన్ బ్యాంక్ ద్వారా రూ.2 లక్షల బీమా క్లెయిమ్ మంజూరైంది. ఈ సందర్భంగా తిప్పారాజుపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ దున్నా సురేష్ , కూటమి నాయకులు యాళ్ల ఆంజనేయ ప్రసాద్ లబ్ధిదారురాలికి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందని అన్నారు. తక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణ లభించే ఈ పథకంలో ప్రతి ఒక్కరూ చేరాలని సూచించారు. బిజినెస్ కరస్పాండెంట్ శేషరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు,బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ మరింత మంది లబ్ధిదారులను చేర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ జ్యోతి కుమారి, వీవోఏ కాసి తరంగిణి, కూటమి నాయకులు యాళ్ల ఆంజనేయ ప్రసాద్, బిజినెస్ కరస్పాండెంట్ శేషరావు తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించబడుతుండటంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై టిడిపిలో చేరికలు





**పేరవరం గ్రామానికి చెందిన దాసరి వీరాంజనేయులు, అత్తిలి సుబ్బారావు పలువురు నాయకులు, పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బండారు**

**పెన్ పవర్ ఆత్రేయపురం, జూన్ 5 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, అదే సమయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణరాజు, క్లస్టర్ ఇన్‌చార్జి ముళ్లపూడి భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పేరవరం గ్రామానికి చెందిన దాసరి వీరాంజనేయులు, అత్తిలి సుబ్బారావు తమ అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, పలు సంక్షేమ పథకాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాల కల్పన దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వ విధానాలు, పాలన పట్ల నమ్మకం పెరగడంతోనే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు..కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ పరిశీలకుడు ఆకుల రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, కంఠంశెట్టి శ్రీనివాస్, చిటికెన సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకవరం కేజీబీవీ లో నెట్ జీరో అండ్ హెల్తీ క్యాంపస్ “సంకల్పం కార్యక్రమం ప్రారంభం...






**శంఖవరం పెన్ పవర్ జూన్ 05:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కేంద్రమైన శంఖవరంలో

కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సాంఘిక, గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖలు ల లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన “నెట్ జీరో అండ్ హెల్తీ క్యాంపస్ “సంకల్పం కార్యక్రమం ప్రారంభం జరిగింది. దీనికి హార్ట్ ఫుల్నెస్ టీమ్ నుండి కోల వెంకటేశ్వరరావు పి.గంగాధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే 5 జూన్ 2026 మొక్కలు నాటే బృహత్పర కార్యక్రమం ప్రారంభించారు. మన నిత్య జీవితం లో మన వల్ల ప్రకృతి కి కలిగే నష్టాన్ని, కాలుష్యాన్ని శూన్యానికి (జీరో ) దగ్గరగా తీసుకు రావాలనే గొప్ప సంకల్పం తో, పాఠశాల పరిసరాలలో భారీగా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. ( గుంతలు తీయడం)ఈ కార్యక్రమంలో నెట్ జీరో టీం సభ్యులు ,

కే జి బి వి ప్రిన్సిపాల్ బి.బాల మణి కుమారి, విద్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి

డా. అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్,జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ఆల్ ఈజ్ వెల్ సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ సభ్యులు, విద్యార్థులు,సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఈజ్ వెల్ సభ్యులు డా.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్,అడవుల నరికివేత వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం,ప్రకృతిని సంరక్షించే చర్యలను ప్రోత్సహించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన థీమ్ “ప్రకృతి నుండి స్ఫూర్తి పొందుదాం.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తు కోసం” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో గ్లోబల్ వార్మింగ్, ప్లాస్టిక్ కాలుష్యం, అడవుల నరికివేత ముఖ్యమైనవని అన్నారు. పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ పేరుతో అడవులను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల జీవవైవిధ్యం తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి జూట్, బట్ట సంచులను ఉపయోగించాలని, ఇంట్లోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి నిర్వహించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు.అలాగే నీరు, విద్యుత్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగించాలని, పెట్రోల్, డీజిల్ వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు. గాలి, నీరు, నేల, అడవులు ఆరోగ్యంగా ఉంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని పేర్కొంటూ “పర్యావరణ పరిరక్షణ మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి” అని అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భూమిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఈజ్ వెల్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి అనసూయ చేతుల మీదుగా కాకినాడలో కాంచీపురం నారాయణి సిల్క్స్ షోరూమ్ ప్రారంభం





**కాకినాడ, జూన్ 5 పెన్ పవర్:** కాకినాడ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం నారాయణి సిల్క్స్ షోరూమ్‌ను ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఆమె రాకతో మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు.

షోరూమ్‌ను ప్రారంభించిన అనంతరం అనసూయ షోరూమ్‌లోని వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న చీరలు, వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండుగలు, వివాహాలు, ఇతర శుభకార్యాల కోసం నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరల్లో వినియోగదారులకు అందించేందుకు నారాయణి సిల్క్స్ కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పట్టు, సిల్క్ చీరలు విభిన్న డిజైన్లు,రంగులు, నమూనాల్లో అందుబాటులో ఉండటం వినియోగదారులను ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు.నూతన షోరూమ్ ప్రారంభంతో కాకినాడ ప్రజలకు మరిన్ని ఆధునిక వస్త్రాల ఎంపికలు అందుబాటులోకి వచ్చాయని ఆమె అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు షోరూమ్ యాజమాన్యాన్ని అభినందించి వ్యాపార అభివృద్ధిని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో షోరూమ్ యాజమానులు కేశవ గుప్తా, సురేష్, ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. కొత్త షోరూమ్ ప్రారంభం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, ఆకర్షణీయమైన వస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయడం సందర్శకులను ఆకట్టుకుంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి






✸ కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కిర్లంపూడి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం సత్తమ్మ తల్లి గుడి దగ్గర, కిర్లంపూడిలో విజ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోనూ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శరకణం రాజబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరకణం రాజబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు
పివిఎన్ మాధవ్,జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ సూచనల మేరకు కిర్లంపూడి మండలంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజానికి తోడ్పాటునందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మనవి చేసారు. మొక్కలు నాటడం వలన ఉష్ణోగ్రత సమతుల్యతకు చెట్లు ఎంతగానో తోడ్పాటునందిస్తాయన్నారు. చెట్లను పెంచడమే లక్ష్యంగా కిర్లంపూడిని వన కిర్లంపూడి గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో మన ఊరి క్షేమం కోసం మన వంతు ప్రయత్నంగా మొక్కలు నాటుదాం, అనే ఆశయంతో ఈ సంవత్సరం కిర్లంపూడి మండలంలో 500 నుండి 1000 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా,వాటి రక్షణకు సేఫ్టీ గ్రిల్స్ ని ఏర్పాటు చేసి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా మండలంలో ఉన్న అధికారుల సహకారం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాస్ రావు , మండల ఉపాధ్యక్షురాలు తణుకు మంగతాయారు, మండల అధ్యక్షులు బుద్ధ పెద్దకాపు, పెండ్యాల నాగేశ్వరరావు, విజ్ఞాన భారతి స్కూల్ ప్రిన్సిపాల్ గాడి శ్రీనివాసరావు, టీచర్స్, సిబ్బంది, అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి

పేరవరంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు







**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5 :**ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీని బాధ్యతగా స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

శుక్రవారం ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణరాజు, క్లస్టర్-1 ఇన్చార్జి ముళ్లపూడి భాస్కరరావు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, అనపర్తి నియోజకవర్గ పరిశీలకుడు ఆకుల రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ కార్యక్రమానికి ఈ-వీ (ఎలక్ట్రిక్ వెహికల్) స్కూటర్‌పై చేరుకుని పర్యావరణ స్పృహను చాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి మొత్తం 45 అర్జీలను స్వీకరించారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పెన్షన్లు, రెవెన్యూ, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టి త్వరితగతిన నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వినతిపత్రాన్ని ప్రాధాన్యతగా పరిగణించి సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని, గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## మొక్కలు నాటడం మనందరి బాధ్యత





**రానున్న తరాలకు మంచి వాతావరణాన్ని అందిద్దాం**

**పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సూత్రం**

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 5**

మొక్కల నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్, పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్లు సైకిల్ ర్యాలీగా గండేపల్లి మండలం జెడ్ , రాగంపేట పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ విచ్చేసి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా మార్గం ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, లేదా పెల్లి రోజు, గుర్తుపెట్టుకుని మొక్కల నాటడం అలవాటు చేసుకోవాలన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ వాడకం ప్రతి ఒక్కరూ మానివేయాలని దానికి బదులుగా గుడ్డ సంచులను స్టీల్ గిన్నెలను వాడకం గా అలవాటు చేసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఉండాలని సూచించారు. అంతేకాకుండా ఇంధన పొదుపు చాలా అవసరమని దాని ద్వారా పొల్యూషన్ తగ్గి ఆరోగ్యం అన్నారు. అంతేకాకుండా సైకిల్ వంటి వాహనాలను అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మనీ బాబు, కందుల చిట్టిబాబు, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కత్తిపూడి శంఖవరం లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగు తమ్ముళ్లు సైకిల్ ర్యాలీ

వెన్నా శివ పర్వత సురేష్ నివాసం నుండి ప్రధాన రహదారుల గుండా సాగిన ర్యాలీ....





**శంఖవరం పెన్ పవర్ జూన్ 05:-** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైకిళ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో అన్నవరం సత్యదేవ ట్రస్ట్ బోర్డ్ నెంబరు పర్వత సురేష్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ వెన్నా శివ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శంఖవరం కత్తిపూడి ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు, గ్రీన్ ఎన్విరాన్ మెంట్ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైకిల్ వినియోగాన్ని పెంచితే కాలుష్యం తగ్గుతుందని, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నాయకులు వివరించారు. ఈ సందర్భంగా వెన్నా శివ పర్వత సురేష్ ,కీర్తి సుభాష్,వీర్ల సూరిబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాహనాల వినియోగం తగ్గించి సైకిళ్లను ప్రోత్సహించాలని,మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. పీఎం నరేంద్ర మోడీ,సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, వీర్ల సూరిబాబు, గాబు కృష్ణ మూర్తి, బొమ్మిడి సత్తిబాబు, బద్ది రామారావు ఈగళ్ళ దేవుళ్ళు, పోలం చిన్నా,సర్ణం గోవిందు, రాజాల చిట్టిబాబు, సాదనాల లక్ష్మీబాబు, కంచిబోయిన శ్రీను,కేళంగి జనార్ధన్,రౌతు శివ, అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,యువత పాల్గొన్నారు.

## రూ.72.42 కోట్లతో కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి

**ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద కేంద్ర-- రాష్ట్ర ప్రభుత్వాల నిధుల మంజూరు : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**కాకినాడ, పెన్ పవర్ జూన్ 5 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి ఎం ఎం ఎస్ వై) కింద రూ.72.42 కోట్ల వ్యయంతో కాకినాడ ఫిషింగ్ హార్బర్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ మరియు సమీకృత మత్స్య రేవుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద సుమారు రూ.72.42 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తున్నాయని, ఈ నిధులతో ఫిషింగ్ హార్బర్‌ను అత్యాధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ మరియు ఇంటిగ్రేటెడ్ ఫిషింగ్ హార్బర్‌గా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలను మత్స్యశాఖ రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సమర్పించిందని చెప్పారు. అనంతరం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద నిధుల మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కోరగా, సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం రూ.72.42 కోట్ల నిధులను ఆమోదించిందన్నారు. ఈ ప్రాజెక్టు అమలుతో హార్బర్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు మత్స్యకారులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించబడుతుందని, చేపల వేట, నిల్వ, రవాణా, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నగర ప్రజలు, మత్స్యకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వనమాడి కొండబాబు తెలిపారు.



# అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్రకు జగ్గంపేట ఆత్మ కమిటీ, వ్యవసాయ అధికారులు




**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 5:** జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. శ్రీనివాస్ అధ్యక్షతన, ఆత్మ సంస్థ సౌజన్యంతో అంతర్ రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్ర జగ్గంపేట నుండి ప్రత్యేక బస్సులో జగంపేట వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి బయలుదేరింది. ముందుగా బస్సుకు ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు జండా ఊపి ప్రారంభించారు. బస్సులో డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ, వెంకట రామన్నగూడెం చేరుకున్నారు. అక్కడ రైతు విజ్ఞాన సదస్సు విజయవంతంగా జరిగింది. జగ్గంపేట ఆత్మ చైర్మన్ పైడిపాల సూరిబాబు ఆధ్వర్యంలో 35 మంది రైతులు ఇందులో పాల్గొన్నారు. జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన బిఎఫ్ఈసి సభ్యులు ఆసక్తిగల రైతులు ఈ రైతువిజ్ఞాన యాత్రకు తరలి వెళ్లారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక స్టాల్స్ ను రైతులు పరిశీలించారు. ఆధునిక సాగు పద్ధతులు, నూతన వంగడాలు, యాంత్రీకరణపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుకై సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గంపేటలో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో రావులమ్మ నగర్ టీడీపీ కార్యాలయం నుండి భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంధనం పొదుపే దేశానికి మేలుకొలుపు", "సైకిల్ తొక్కుదాం – భూమిని కాపాడుదాం", "ప్లాస్టిక్ వద్దు – పచ్చదనం ముద్దు" అనే నినాదాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శిస్తూ వందలాది కార్యకర్తలు, యువత ఉత్సాహంగా ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి పౌరుడి కర్తవ్యం. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పచ్చదనం పెంపు కోసం కట్టుబడి ఉంది. నేను పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎలక్ట్రానిక్ సైకిల్ తీసుకుని ఆ సైకిల్ వాడడం జరుగుతుందని నాయకులు అందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ





**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 5:** గండేపల్లి మండలం పి నాయకం పల్లి సొసైటీ ఆవరణలో శుక్రవారం యల్లమిల్లి,పి నాయకంపల్లి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. గండేపల్లి తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పి నాయకం పల్లి కి చెందిన 1014, యల్లమిల్లి గ్రామానికి చెందిన 1025 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాస్ పుస్తకాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు,ఎస్వీఎస్ అప్పలరాజు,వైస్ ఎంపీపీ కుంచే రాజా,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు,పి నాయకంపల్లి సొసైటీ అధ్యక్షులు పాలకుర్తి ఆదినారాయణ,గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ,యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు,సొసైటీ సీఈఓ కోడెల సుబ్బారావు వీఆర్వో సాయి ప్రసాద్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ డి.ఈ.ఈగా బాధ్యతలు స్వీకరించిన కే. రాంబాబు



**విద్యుత్ సేవలు మరింత వేగవంతం అవుతాయని హామీ**

**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 5:** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్ సేవల మెరుగుదలకు కీలక అడుగుగా కొత్తపేట కేంద్రంగా నూతన విద్యుత్ డివిజన్ ఏర్పాటు చేయబడింది. కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి ఫలితంగా డివిజన్ ఏర్పాటుకాగా, దీనికి ప్రథమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా కే. రాంబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.నూతన విద్యుత్ డివిజన్ పరిధిలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, పి.గన్నవరం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలు చేరనున్నాయి.డివిజన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు మరింత చేరువలో విద్యుత్ పరిపాలన అందుబాటులోకి రానుండటంతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారంలో వేగం పెరగనుంది.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డి.ఈ.ఈ కే. రాంబాబు మాట్లాడుతూ, కొత్త డివిజన్ ఏర్పాటుతో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, సమర్థవంతమైన,వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించడం, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం, సేవల ప్రమాణాలను మరింత మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూతన డి.ఈ.ఈకి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త డివిజన్ ఏర్పాటు ప్రాంతీయ విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి దోహదపడటంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.కొత్తపేట కేంద్రంగా విద్యుత్ డివిజన్ ఏర్పాటవడం ద్వారా కోనసీమ ప్రాంతంలోని తొమ్మిది మండలాల ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకునే అవకాశం కలగనుంది.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం




**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 5:** అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి నేటికి రెండేళ్లు గడుస్తుందని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి , మాజీ మంత్రి తోట నరసింహం ప్రశ్నించారు. శుక్రవారం తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జగ్గంపేటలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల ముందు ఉంచి అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం ఎన్నికల మేనిఫెస్టో, హామీల పత్రాలను దగ్ధం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఒమ్మి రఘురాం, రావుల గణేష్ రాజా, కరుటూరి వీర్రాజు, పెద్దద రాజబాబు, భూమాడ గణపతి, గుర్రం అబ్బు, కుండ జాన్ వెస్లీ, కాపవరపు ప్రసాద్, వరుపుల సూరిబాబు, సప్పా రఘునాథ్, నక్కశ్రీను తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడువారాల వెంకన్న ఆలయానికి రూ.1,00,116 విరాళం..





**భక్తులతో కిటకిటలాడిన వాడపల్లి క్షేత్రం**

**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 5:** ఏడువారాల వెంకన్న దర్శనానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శుక్రవారం ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా కనిపించగా, స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది.

ఈ సందర్భంగా ఆలయంలో అష్టోత్తరం, నిత్య కళ్యాణం తదితర ఆర్జిత సేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు వేదోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న భక్తులు స్వామివారి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ విరాళాలు సమర్పించారు. ఇందులో భాగంగా విజయవాడ ఆటోనగర్‌కు చెందిన కారంపూడి శకుంతల దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు వారి విరాళాన్ని స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు.విరాళం సమర్పించిన దాతలను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ అసిస్టెంట్ అధికారి వై. శ్రీనివాస్ దాతలను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా బహుకరించారు.భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

## నేటి సమాజంలో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి....



- మన ఇంటి ప్రదేశాల్లో మొక్కలను నాటడం పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- సామాజిక కార్యకర్త మేకల కృష్ణ

**శంఖవరం పెన్ పవర్ జూన్ 05:-** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించి నప్పుడే ఆరోగ్యం సొంతమవుతుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం ద్వారా కాలుష్యం బారి నుంచి దూరం కావచ్చుని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం గ్రామం లో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మేకల కృష్ణ మాట్లాడుతూ ఒక్కో చెట్టు నుంచి రోజుకు మూడు సిలిండర్ల ఆక్సిజన్ విడుదలవుతుందని,ఇదే మనిషి బతికేందుకు కారణం అని అన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని మన ఇంటి ప్రదేశాల్లో మొక్కలను నాటడం సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని మేకల కృష్ణ పిలుపు నిచ్చారు.

# ఏఐతో సమర్ధంగా వైద్య సేవలు

**చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించండి**




**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 05;** చిన్నారుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో వారికి వైద్య సేవలు అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) సాంకేతికను సమర్థంగా వినియోగించుకోవాలని కొత్తపేట ఐసిడిఎస్ సిడిపిఓ ఏ గజలక్ష్మి సూచించారు. ఆమె ఆధ్వర్యంలో ఎంపీడీవో ఏ రాజు అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండలంలోని అందరూ అంగన్వాడీ కార్యకర్తలకు జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదపళ్ల పిహెచ్సి వైద్యులు డాక్టర్ సాయి కిషోర్ పాల్గొని ప్రసంగించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పిల్లల్లో ఎదుగుదల లోపాలు, పోషకాహార సమస్యలు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులను ముందుగానే గుర్తించడం సాధ్యమవుతుందని తెలిపారు. యాప్ ఆధారిత స్క్రీనింగ్ విధానం సులభమన్నారు. సిబ్బంది దానిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిడిపిఓ గజలక్ష్మి ఆదేశించారు. రోజూ ఉదయాన్నే హెల్త్ డైలీ రిపోర్టు, వివరాలను తప్పనిసరిగా సమర్పించాలన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్న వారిని ఆసుపత్రికి రెఫర్ చేసి ఆ సమాచారాన్ని వెంటనే అదించాలని సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం, అలవాట్లపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్యపర్చాలని ఆదేశించారు. గృహ సందర్శనల సమయంలో ప్రతి గర్భిణి, బాలింత వద్ద ఉన్న మాతా శిశు సంరక్షణ కార్డులను స్వయంగా తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ,సూపర్వైజర్లు జిఎస్. నాగ సత్యవేణి, బి.వరలక్ష్మి దేవి, ఎస్.కె ఫాతిమా బిబి,వై హిమశ్రీ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివకుమార్ మృతి కలిచివేసింది

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిన్నబాబు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించి వేగ నిరోధకాలు ఏర్పాటుకు హామీ



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 05;**ఆలమూరు మండలం, పెనికేరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు యర్ర హేమ శివకుమార్ మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు గురువారం శివకుమార్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శివకుమార్ అకాల మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న తండ్రి, కుటుంబ సభ్యులను ఓదార్చిన ఈదర చిన్నబాబు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించిన ఈదర చిన్నబాబు, ప్రమాద తీవ్రతపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. జంక్షన్‌కు వచ్చే రెండు రోడ్ల వద్ద ప్రమాదాలు నివారించేందుకు వేగ నిరోధకాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రోడ్డు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, రాళ్లను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. రహదారి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్తులతో మాట్లాడిన ఆయన యువత రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, యువకులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ నియంత్రణ పాటించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని చెప్పారు. చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని శివకుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం





**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 05;**మండలంలోని పినపళ్లలో అత్యంత భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం జరిగింది. స్థానిక శివాలయం ఎదురుగా ఉన్న మైదానంలో భక్తుల సహకారంతో గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త వక్కపట్ల ధనేంద్ర శ్రీశ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. వాడపల్లి దేవస్థానం నుంచి దేవతామూర్తుల విగ్రహాలను నిర్వాహకులు తీసుకువచ్చారు. అందులో భాగంగా తొలిరోజు శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చారణల మద్య ఈ సుదర్శన హోమం జరిగింది. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ హోమాన్ని భక్తి పారవశ్యంతో తిలకించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

నేడు శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం

స్థానిక శివాలయం ఎదురుగా ఉన్న మైదానంలో శనివారం శ్రీశ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. దేదీప్యమానమైన విద్యుతీలంకరణ, భారీ స్థాయిలో అలంకరించబడ్డ పూల మండపంలో ఈకళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు.

## ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి







- జూన్ 10 నుంచి నారుమడి పనులు ప్రారంభించేలా రైతులను ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 5 పెన్:** రాబోయే ఖరీఫ్ సీజన్‌ను విజయవంతం చేయడంతో పాటు ముందస్తు సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పూర్తి సన్నద్ధతతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, ఏపీఎంఐపీ, సహకార, ప్రకృతి వ్యవసాయం, మత్స్య, పశు సంవర్ధక శాఖల అధికారులతో ఖరీఫ్ సన్నద్ధతపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో జూన్ 1వ తేదీ నుంచే సాగునీటిని విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలో జూన్ 10 నాటికి కాలువలకు నీరు చేరే అవకాశముందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి, సాధారణ పద్ధతికి భిన్నంగా ముందుగానే నారుమడులు వేసుకుని వరి నాట్లు ప్రారంభించేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల వారీగా విత్తనాలు, ఎరువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎరువుల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన యాప్ వినియోగంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

జిల్లాలో యూరియా సరఫరాపై రైతుల్లో ఎలాంటి అపోహలు లేకుండా సమర్థవంతమైన పంపిణీ చేపట్టాలని, ప్రభుత్వం నిషేధించిన వరి రకాలను రైతులు సాగు చేయకుండా ముందుగానే సమాచారం అందించాలని ఆదేశించారు. సాగునీటి లభ్యతపై ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ అధికారులు పనిచేయాలని చెప్పారు.అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ శాఖలు అంతర పంటల సాగును ప్రోత్సహించి రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని, రైతులను లాభాల బాట పట్టించే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ ఎన్. విజయ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి సిరిల్, ఏపీఎంఐపీ పీడీ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడీ డా.టి.పి. మనోహర్ కుమార్,మత్స్య శాఖ అధికారి కె.కృష్ణారావు,ప్రకృతి వ్యవసాయ అధికారి ఎలియాజరు, పట్టు పరిశ్రమ, సహకార, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులకు శిక్షణ.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 5:**ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో మండలంలోని మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహకులకు, సహాయకులకు శుక్రవారం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం ఎంఈఓ, వి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కు రిసోర్స్ పర్సన్ లుగా ఎంఈఓ 2 వై అచ్చిరాజు, సిఆర్ఎంటిఇ, రాంజీ ప్రసాద్ వ్యవహారించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పౌష్టికహారం,పరిసరాల పరిశుభ్రత,వంట గది శుభ్రతతోపాటు ఏ టెంపరేచర్ లో ఏ ఏ పదార్దాలు వండాలి, కూరగాయలు,ఆకు కూరలు శుభ్రపరిచే విధానం తదితర విషయాలు రిసోర్స్ పర్సన్ లు వివరించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని చెందిన సుమారుగా 68 మంది మధ్యాహ్నం భోజన పథకం నిర్వహకులు శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయికి వెళ్లిన పెద్దిపాలెం గ్రామానికి చెందిన మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకురాలు అనంతలక్ష్మిని, ఎంఈఓ లతోపాటు ఏపీ సి ఆర్ పి డబ్ల్యూ ఎ, రాష్ట్ర అధ్యక్షులు ఇ రాంజీ ప్రసాద్ మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకుల మండల ప్రెసిడెంట్ పక్కుర్తి వరలక్ష్మి తదితరులు ఘనంగా సన్మానించారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బాదంపూడి గ్రామపంచాయతీ




**పెన్ పవర్, ఉంగుటూరు: జూన్ 5**

ఉంగుటూరు మండలం బాదంపూడి గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కె.వి. గిరిధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.

కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే మొక్కల పంపిణీ, మొక్కల నాటకం కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు.

గ్రామసభ సందర్భంగా దానం నగర్ కాలనీ వాసులు కోళ్ల ఫారం, డ్రైనేజీ సమస్యలు, ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గెద్దం రమేష్‌బాబు, కూటమి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనార్ధన స్వామిని, శ్రీ నూకాంబిక అమ్మ వారిని దర్శించుకున్న తహసీల్దార్ కుశరాజు






**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 05;**ఆలమూరు తాసిల్దారుగా నియమితులైన కందుల కుశరాజు శుక్రవారం మండలంలోని ఆలమూరు జనార్ధన స్వామిని, చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మ వారిని దర్శించుకున్నారు. కాకినాడ జిల్లాలో పనిచేస్తున్న కుశరాజు పదోన్నతి పై ఆలమూరు తాసిల్దారుగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన ముందుగా ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామిని, చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈయనకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు బైరిశెట్టి రాంబాబు, వీరి అప్పారావు గౌడ్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు